## మంత్రి సంతాపం

నిర్మల్ అర్బన్, అక్టోబర్ 12 : మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మాతృమూర్తి వేముల మంజులమ్మ మరణం పట్ల మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి సంతాపం ప్రకటించారు. ప్రశాంత్ రెడ్డికి, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించాలని మంజులమ్మ ఆత్మకు సద్గతులు కలగాలని ప్రార్థించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## రక్త పరీక్షలు

నిర్మల్ చైన్‌గేట్, అక్టోబర్ 12 : నిర్మల్‌లోని బంగల్‌పేట అర్బన్ ఆరోగ్య కేంద్రంలో గురువారం పలువురికి రక్త పరీక్షలు చేశారు. హెచ్ఐవీ, ఎయిడ్స్ అవేర్‌నెస్ కార్యక్రమంలో భాగంగా రోగులకు వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేశారు.



WANTED


★ రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-320501-AII

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.




# గృహలక్ష్మి @ 6,292

- నిర్మల్ జిల్లావ్యాప్తంగా లబ్ధిదారుల ఎంపిక
- మూడు దశల్లో రుణం మంజూరు
- వంద శాతం రాయితీతో రూ.3 లక్షలు

నిర్మల్ అర్బన్, అక్టోబర్ 12 : పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం గృహ లక్ష్మి పథకానికి శ్రీకారం చుట్టింది. ఇప్పటికే నిరుపేద ప్రజలను గుర్తించి కోట్లాది రూపాయల నిధులతో నిర్మల్, ఖానాపూర్, ముథోల్ నియోజక వర్గాల్లో దాదాపు 7 వేల డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణాలను చేపట్టింది. 80 శాతం మంది నిరుపేద కుటుంబాలకు ఉచితంగా ఇండ్లను పంపిణీ చేశారు. సొంత స్థలం ఉన్న వారికి డబుల్ బెడ్రూం తీసుకోని వారి ఆర్థిక ఇబ్బందులను గుర్తించిన ప్రభుత్వం గృహ లక్ష్మి పథకం ద్వారా లబ్ధి చేకూరుస్తున్నది. సొంత ఇంటి స్థలం ఉన్న ప్రజలకు రూ.3 లక్షల రుణాన్ని అందించనుంది. ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వం అందించే రూ.3 లక్షల నిధులను 100 శాతం రాయితీతో అందించనుండడంతో పేదల ముఖాల్లో చిరునవ్వులు విరబూస్తున్నాయి. తొలిదశలో జిల్లా వ్యాప్తంగా 53,333 మంది గృహలక్ష్మి పథకానికి దరఖాస్తులు చేసుకోగా ఇందులో 6292 మంది లబ్ధిదారులను అధికారులు గుర్తించారు.

**జిల్లా వ్యాప్తంగా 6292 మంది లబ్ధిదారులు**

గృహలఝ్మి పథకానికి నిర్మల్ జిల్లాలోని మూడు నియోజక వర్గాల్లోని 19 మండలాలకు చెందిన అర్హులను అధికారులు గుర్తించారు. ఇందులో జిల్లా వ్యాప్తంగా మొత్తం 6292కి లబ్ధి చేకూరనుంది. ఇందులో నిర్మల్ నియోజక వర్గంలో 2594 మంది, ముథోల్ నియోజక వర్గంలో 2422, ఖానాపూర్ నియోజకవర్గంలో 1276 మందిని అర్హులుగా అధికారులు గుర్తించారు.

**ఒక్కో లబ్ధిదారుడికి రూ.3 లక్షల సాయం**

జిల్లాలోని 6292 మందిని మొదటి జాబితాలో అర్హులుగా గుర్తించి వారికి రూ.3 లక్షలు అందించనున్నారు. మొదటి దశ పునాది పూర్తయిన తర్వాత రూ. లక్ష, రెండో దశలో పైకప్పు సమయంలో మరో లక్ష, ఇల్లు పూర్తయిన తర్వాత మరో లక్ష ఇలా మూడు విడుతల్లో లబ్ధిదారుల ఖాతాలో జమచేయనున్నారు.

**జిల్లా వ్యాప్తంగా మండలాల వారీగా అర్హులు**

| క్ర.సంఖ్య | మండలం | సంఖ్య |
|---|---|---|
| 1 | సోన్ | 314 |
| 2 | దిలావర్‌పూర్ | 312 |
| 3 | లక్ష్మణచాంద | 321 |
| 4 | నిర్మల్ రూరల్ | 368 |
| 5 | మామడ | 263 |
| 6 | నర్సాపూర్ (జీ) | 132 |
| 7 | సారంగాపూర్ | 398 |
| 8 | నిర్మల్ మున్సిపాలిటీ | 486 |
| 9 | ముథోల్ | 386 |
| 10 | కుభీర్ | 000 |
| 11 | భైంసా మున్సిపాలిటీ | 328 |
| 12 | భైంసా రూరల్ | 648 |
| 13 | లోకేశ్వరం | 412 |
| 14 | కుంటాల | 260 |
| 15 | బాసర | 229 |
| 16 | తానూర్ | 000 |
| 17 | నర్సాపూర్(జీ) | 159 |
| 18 | కడెం | 315 |
| 19 | పెంబి | 192 |
| 20 | దస్తురాబాద్ | 262 |
| 21 | ఖానాపూర్ మున్సిపాలిటీ | 146 |
| 22 | ఖానాపూర్ రూరల్ | 361 |

## కులం పేరుతో దూషించిన ఐదుగురికి జరిమానా

ఎదులాపురం, అక్టోబర్12: కులం పేరుతో దుషించిన ఐదుగురికి నెల జైలు లేదా ఒక్కొక్కరికీ రూ.3 వేలు జరిమానా విధిస్తూ ఎస్సీ, ఎస్టీ కోర్టు న్యాయమూర్తి డాక్టర్ శివరాం ప్రసాద్ తీర్పును వెలువరించినట్లు లైజన్ అధికారి ఎం గంగాసింగ్ తెలిపారు. కేసు వివరాలు ఇలాఉన్నాయి. జైనథ్ మండలం లోని గూడ గ్రామనికి చెందిన నిమ్మల ప్రభాకర్‌ను 2020 సంవత్సరం అదే గ్రామానికి చెందిన ఎద్దుల వినోద్, నెమ్మది శ్రీధర్, నెమ్మది శ్రీపతిరావ్, షేక్ హుస్సేన్, తోట రమేశ్ దసరా పండుగ రోజు కులం పేరుతో దూషించి దాడి చేశారు. బాధితుడు తనను కులం పేరుతో దూషించి, దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. అప్పటి ఏఎస్ఐ జీవన్ కుమార్ 26 అక్టోబర్ 2020లో కేసు నమోదు చేశారు. డీఎస్పీ ఎన్ఎన్ఎస్వీ వెంకటేశ్వర్‌రావు కేసు దర్యాప్తు చేపట్టారు. సీడీవో జమీర్ 11 మంది సాక్ష్యులను ప్రవేశ పెట్టారు. పీపీ ఈ కిరణ్ కుమార్ రెడ్డి కేసు వాదించగా. నేరం రుజువైంది. ఈమేరకు గురువారం ఎస్సీ, ఎస్టీ కోర్టు డాక్టర్ న్యాయమూర్తి శివరాం ప్రసాద్ ఐదుగురికి ఒక నెల జైలు శిక్షణ లేదా ఒక్కొక్కొరికీ రూ.3 వేలు చొప్పున జరిమానా విధించారు. ఒక్కొక్కొరు రూ.3 వేలు జరిమానా కట్టారు.

## ముగ్గురికి జరిమానా

ఎదులాపురం, అక్టోబర్ 12 : దళితుడి స్థలమ ని తెలిసి కూడా అక్రమించిన కేసులో ముగ్గురికి రూ.500 చొప్పున జరిమానా విధిస్తూ ఎస్సీ, ఎస్టీ కోర్టు న్యాయమూర్తి డాక్టర్ శివ రాం ప్రసాద్ తీర్పును వెలువరించినట్లు కోర్టు లైజన్ అధికారి ఎం గంగాసింగ్ తెలిపారు. ఈ కేసు వివరాలను వెల్లడించారు. 2014లో తానూర్ మండలం ఎల్వీ గ్రామానికి చెందిన కాంబ్లే అనంద్‌కు సం బంధించిన భూమి ఆదిలాబాద్ రూరల్ పరిధిలో ఉంది. అయితే వకుల భరణం ఆదినాథ్, మహ్మత్ ముజాయిద్(ముజ్జు), సయిద్ అహ్మద్ కలిసి కాంబ్లే అనంద్ స్థలాన్ని అక్రమించేందుకు యత్నించారు. 13 జూన్ 2014న ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్ఐ సీహెచ్ రాణప్రతాప్ కేసు నమోదు చేశారు. డీఎస్పీ లక్ష్మినారాయణ కేసు దర్యాప్తు చేసి చార్ట్‌షీట్ దాఖలు చేశారు. సీడీవో కే నారాయణ 14 మంది సాక్ష్యులను కోర్టులో ప్రవేశ పెట్టారు. పీపీ ఈ కిరణ్ కుమార్ రెడ్డి కేసు వాదించారు. కేసులో నేరం రుజువైంది. దీంతో వారికి జరిమానా విధించారు.

## రూ.లక్ష సీజ్

దస్తూరాబాద్, అక్టోబర్ 12 : దస్తూరాబాద్ మండల శివారులో గురువారం పోలీసులు చేసిన తనిఖీల్లో రూ.లక్ష స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. ఈ నగదును మున్యల్ గ్రామానికి చెందిన ఉల్వ కానీ శ్రీనివాస్ నుంచి తీసుకున్నట్లు తెలిపారు. ఎన్నికల నిబంధనలకు ప్రకారం యాభై వేల కంటే ఎక్కువ నగదు ఉండ వద్దని సూచించారు. పట్టుకున్న నగదును సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసులు పాల్గొన్నారు


పట్టుబడిన రూ,లక్ష

# రివాల్వర్ ఎత్తుకెళ్లి.. అత్తను కాల్చి..

- గుండ్లసింగారం ఘటనపై కోటపల్లి పోలీస్‌స్టేషన్‌లో డీసీపీ విచారణ
- కానిస్టేబుల్ ప్రసాద్‌పై చోరీ కేసు

కోటపల్లి, అక్టోబర్ 12 : హన్మకొండ జిల్లా గుండ్ల సింగారంలో అత్తను రివాల్వర్‌తో కాల్చి హతమార్చిన ఘటనలో కోటపల్లి పోలీస్ స్టేషన్ నుంచి కానిస్టేబుల్ ప్రసాద్ రివాల్వర్‌ను చోరి చేసి ఎత్తుకెళ్లినట్లు తెలుస్తోంది. గతంలో ఆయన ప్రవర్తన సరిగా లేకపోవడంతోనే గోదావరిఖని నుంచి కోటపల్లి పోలీస్ స్టేషన్‌కు బదిలీపై వచ్చాడు. బుధవారం రాత్రి తనకు వారెంట్ కావాలని అక్కడ విధుల్లో ఉన్న పోలీస్ అధికారిని అడిగినట్లు సమాచారం. ఆయుధ కర్మాగారంలో ఆ బుక్ ఉండగా, తాళం చెవి తీసుకొని ఆ గదిలోకి వెళ్లిన ప్రసాద్ వారెంట్ బుక్‌తో పాటు ఎస్ఐ రివాల్వర్ తీసుకొని వెళ్లినట్లుగా అనుమానాలు వెలువడుతున్నాయి. రాత్రి సమయంలో ఈ ఘటన జరగడం, పోలీస్ స్టేషన్ నుంచి రివాల్వర్ తీసుకొని వెళ్లిన ప్రసాద్ గుండ్లసింగారంలో తన అత్త కమలను హతమార్చడంతో ఈ సంఘటన వెలుగులోకి వచ్చింది. కాగా ఘ టనా స్థలంలో అత్త కమల అక్కడికక్కడే చనిపోగా, స్థానికులు ప్రసాద్‌ను చితకబాదినట్లు సమాచారం.


కానిస్టేబుల్ ప్రసాద్

**కోటపల్లి పోలీస్ స్టేషన్‌లో డీసీపీ విచారణ**

కోటపల్లి కానిస్టేబుల్ ప్రసాద్ హన్మకొండ జిల్లాలోని గుండ్లసింగారంలో తన అత్తను రివాల్వర్‌తో కాల్చి చంపడం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేకెత్తించింది. రామగుండం సీపీ రెమా రాజేశ్వరి ఆదేశాల మేరకు మంచిర్యాల డీసీపీ సుధీర్ రాంనాథ్ కేకన్ విచారణ చేపటారు. మంచిర్యాల డీసీపీతో పాటు జైపూర్ ఏసీపీ మోహన్ కోటపల్లి పోలీస్ స్టేషన్‌కు చేరుకొని విధుల్లో ఉన్న సిబ్బంది నుంచి వివరాలు సేకరించారు. పోలీస్ స్టేషన్ నుంచి ఎస్ఐ షార్ట్ వెపన్ ఎలా అదృశ్యమైంది.. ఆ సమయంలో విధుల్లో ఉన్న సిబ్బంది ఎవరు అనే విషయంపై వివరాలు సేకరించినట్లు తెలిసింది. నివేదికను సీపీకి పంపనున్నట్లు డీసీపీ తెలిపారు. కాగా ప్రసాద్ పై చోరీ కేసు నమోదైంది.

# యాప్‌లపై పూర్తి అవగాహన ఉండాలి

- ఆదిలాబాద్ కలెక్టర్ రాహుల్ రాజ్
- అధికారులతో సమీక్ష

ఆదిలాబాద్ రూరల్, అక్టోబర్ 12 : సీ విజిల్, సువిధ యాప్ నిర్వహణపై పూర్తి అవగాహన కలిగి ఉండా లని ఆదిలాబాద్ కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో గురువారం సమీక్షా సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు. అంతకు ముందు ఈ- డిస్ట్రిక్ మేనేజర్ యాప్‌లపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించి సందేహాలను నివృత్తి చేశారు. అనంతరం ఎస్ఎస్‌టీ సర్వైలెన్స్ బృందాల అధికారులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు పోలీస్, ఎస్ఎస్‌టీ సర్వైలెన్స్ బృందాలు జిల్లాలో పకడ్బందీగా తనిఖీలు నిర్వహించాలన్నారు. ప్రజలు ఎన్నికల కోడ్ ముగిసే వరకు రూ.50 వేల వరకే నగదు తీసుకెళ్లేందుకు మాత్రమే అనుమతి ఉంటుందని, ఆధారాలు లేకుండా పెద్ద మొత్తంలో నగదు తీసుకెళ్తే ఆధారాలు సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. పట్టుబడిన నగదు, వస్తువులను విడుదల చేసేందుకు వచ్చిన ఫిర్యాదులు, దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు. రూ.10 లక్షలు, ఆపై కంటే ఎక్కువ నగదు స్వాధీనంపై ఆదాయపు పన్ను శాఖకు సమాచారం అందించాలని సూచించారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఖుష్బు గుప్తా, శిక్షణ సహాయ కలెక్టర్ వికాస్ మోహతో, ఆర్డీవో స్రవంతి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్


పాల్గొన్న అధికారులు